సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడపబడుచున్న హంస కలం పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్‌లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :22,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, బుధవారం, 04-02-2026

## వాణిజ్య ఒప్పందానికి ఓకే



భారత్‌పై సుంకాల్ని 18 శాతానికి తగ్గిస్తున్నాం

ప్రధానితో ఫోన్ చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన

25 శాతం అదనపు సుంకాలూ ఉండబోవన్న శ్వేతసౌధం

ట్రంప్‌నకు 140 కోట్ల మంది తరపున కృతజ్ఞతలు.. సుంకాల తగ్గింపుపై మోదీ

ఢిల్లీ: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి మిగతా..2లో

## 4 నెలలుగా నిలిచిన ఒప్పందం.. అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..!



ఢిల్లీ: వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని అమ్మేశారని విమర్శించారు. "దాదాపు నాలుగు నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందం సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఎందుకు ఖరారైందో మనం అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రధానిపై తీవ్ర ఒత్తిడి ఉంది. అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణం. వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు. రైతుల కష్టాన్ని, మొత్తం దేశాన్నే అమ్మేశారు" అని రాహుల్ విమర్శలు చేశారు.

విమర్శలు ఎదురైనా.. మా సహనమే గెలిపించింది : ప్రధాని మోదీ

అంతకుముందు భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ ఆరోపించారు. మిగతా..2లో

## సంగారెడ్డిలో ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు




- సంగారెడ్డి, సదాశివపేటలలో రెబల్స్ బెడద
- పార్టీ నిర్ణయాన్ని కాదని బరిలో నిలిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ : తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకు కూడా

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

- వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి
- ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి




హైదరాబాద్: హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం

## మేడారం జాతర విజయవంతం

- మేడారం జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ప్రశంసించారని మంత్రి సీతక్క తెలిపారు.
- క్లాస్, మాస్‌తోపాటు ఉన్నతస్థాయి వర్గాల వారూ ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు.




హైదరాబాద్, ఫిబ్రవరి 03: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంతమైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం
### రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదు




- అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు
- దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందని చెప్పిన ప్రభుత్వ వర్గాలు

ఢిల్లి : అమెరికాతో కుదిరిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో భారత రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ముప్పు లేదని, వారి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తేల్చిచెప్పాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నితమైన రంగాలను విదేశీ ప్రభావం నుంచి కాపాడేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశాయి. అదే సమయంలో దేశ ఇంధన అవసరాల కోసం

## ప్రధాని మోదీకి ప్రముఖుల అభినందనలు
### అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మైలురాయి

- భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నట్లు ట్రంప్ వెల్లడి
- అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందన్న ట్రంప్



ఢిల్లి : భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ సహా పలువురు స్పందించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మిగతా..2లో


## ప్రధాని మోదీ వణికిపోయి దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు
- ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారన్న రాహుల్




ఢిల్లి : అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్‌సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు. భారత జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని దుయ్యబట్టారు. లోక్ సభ నుంచి బయటకు వచ్చిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 4 నెలలుగా ఆగిపోయిన ఒప్పందం సాయంత్రానికి ఎలా జరిగిందని ప్రతిపక్ష రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ప్రధాని మోదీపై తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు. సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవటం ఇదే మొదటిసారి అని రాహుల్ అన్నారు. "అమెరికా ఒత్తిడితో ప్రధాని మోదీ వణికిపోయారు.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...
### కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు




- రాష్ట్ర అభివృద్ధి, నిధుల సమీకరణే ప్రధాన అజెండా
- అమరావతి, విభజన హామీలపై చర్చించే అవకాశం
- ఐటీ, విద్యా రంగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు,

## విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్టు గుర్తింపు
- అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ
- మూడున్నర గంటల పాటు మంత్రివర్గ సమావేశం
- సిట్ సమర్పించిన నివేదికలో పాత్రధారులపై మాత్రమే సిఫార్సు చేసిందన్న మంత్రివర్గం
- అసలు సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం



అమరావతి : తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై అసలు సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ వేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గంలో సిట్ నివేదికపై చర్చ కొనసాగింది. అన్ని అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై చర్చించారు. లడ్డూ కల్తీ జరిగిన విధానం, వివిధ విభాగాల తప్పిదాలను వివరిస్తూ నివేదిక ఉంది. ఇందులో ప్రభుత్వానికి సిట్ సమర్పించిన నివేదికలో పాత్రధారులపై మాత్రమే సిఫార్సు చేసిందని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది.అసలు సూత్రధారుల్ని తేల్చేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. విచారణ అంశాలకు, ఛార్జ్ షీట్‌లో ఉన్న - మిగతా 2 లో

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- అధిక ధరలకు మద్యం విక్రయిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు
- దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలి
- అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచన



## మంగళవారం కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సిబిసిఐడి కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపిహెచ్బి డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని.. ఇందులో భాగంగానే అండర్పాస్ బ్రిడ్జిలు.. పార్కులు, నీటి పైప్లైన్లు తదితర పనులు పూర్తి చేసుకున్నామని... ఇంకా పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులను విడుదల జాప్యంతో పనులు పెండింగ్లో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, శివప్రసాద్, శ్రీకాంత్, దయాకర్ రెడ్డి, వంశీ, అనంత రావు, సాంబశివరావు, శ్రీనివాస్, బసవరాజు, గుప్తా, మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మార్కెట్లో హ్యాండ్బ్యాగ్ చోరీ: ముగ్గురు దొంగల అరెస్టు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** కూరగాయల మార్కెట్లో రద్దీని ఆసరాగా చేసుకుని మహిళల హ్యాండ్బ్యాగులు దొంగిలిస్తున్న ముగ్గురు మహిళలను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్హెచ్ఓ కె.వి.సుబ్బరావు తెలిపారు.మూసాపేట ప్రగతినగర్కు చెందిన లోపెట్టి నాగమణి గత నెల 13న రాత్రి స్థానిక మార్కెట్లో కూరగాయలు కొంటుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆమె హ్యాండ్బ్యాగ్ను అపహరించారు. అందులో రూ.40 వేల నగదు ఉన్నట్లు బాధితురాలు జనవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి మంగళవారం రోజు ఉదయం వై జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఫతేనగర్, సనత్నగర్కు చెందిన బండారి షాలిని(34), గంబూ మహేశ్వరి(43), ఉప్పు సరిత(38)గా గుర్తించారు. నిందితులు రద్దీగా ఉండే ప్రాంతాలు, జాతరలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఎస్హెచ్ఓ వెల్లడించారు. నిందితుల నుంచి రూ.1,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మార్కెట్లు, మాల్స్ వంటి రద్దీ ప్రదేశాలకు వెళ్లే మహిళలు తమ వెంట తెచ్చుకునే బ్యాగులు, నగదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## బౌరంపేట శ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** బౌరంపేట, దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని శ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన జాతర ఉత్సవాల్లో బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇలాంటి సంప్రదాయ జాతరలు మన సంస్కృతి, ఆచారాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు" అనంతరం మల్లన్న జాతర విజయవంతంగా జరగడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళి యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల యాదయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్, మరియు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరంపూజ్య సంత్ శిరోమణి జగద్గురు రవిదాస్ జి మహారాజ్ 649వ జయంతి వేడుకలు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** మూసాపేట్ జనతా నగర్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. మహారాజ్ సామాగర్ సమాజ్ వారి ఆధ్వర్యంలో మూసాపేట్ జనతా నగర్లోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన సంత్ రవిదాస్ జయంతి వేడుకల్లో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ రవిదాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్నందుకు కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సంత్ రవిదాస్ బోధించిన సమానత్వం, మానవత్వం, కులభేదాలు లేని సమాజ భావనలు నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన చూపిన భక్తి మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినదని అన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, జిల్లా కార్యదర్శి తూము శైలేష్, బిజెపి సీనియర్ నాయకులు కర్కా డాకయ్య, ఐలయ్య, బిజెపి నాయకులు భూముల జీవన్, ప్రశాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేకళ4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఫిబ్రవరి12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి!

ఆదర్శ జీపీ,మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షులు లిదాను



**ఫిబ్రవరి 03 హంస కలం:** జక్రాన్ పల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు పిలుపునిచ్చారు. మూడు ఫిబ్రవరి 2026 న జక్రాన్ పల్లి గ్రామపంచాయతీ వద్ద పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దాసు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛ్ భారత్ లో క్రియాశీల పాత్ర పోషిస్తున్న సఫాయి కార్మికులను నరేంద్ర మోడీ గారు ఢిల్లీకి పిలిపించి, సన్మానం చేసి, 12 గంటల పని విధానాన్ని నెత్తిన రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రకటించి, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని అత్యున్నతమైన సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తేదీన ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేసి కార్మికులపై ఉన్న ప్రేమను నిరూపించాలని ఆయన మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ గారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఉపాధి భద్రత కల్పించాలని, 2024 జనాభా ప్రాతిపదికన ఉద్యోగ సిబ్బందిని నియమించాలని, కనీస పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోని 50 కోట్ల మంది కార్మికులుండగా కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే చట్టాలు అమలు చేస్తున్నారని, మిగిలిన 43 కోట్ల మందికి కార్మిక చట్టాలు అమలు కాక, కనీస వేతనాలు లేక, భద్రత లేక కష్టాల పాలు అవుతున్నారని ఆయన తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను గత ఆరు సంవత్సరాల నుండి కేంద్రం అమలు చేయడానికి ప్రయత్నం చేయగా కార్మిక సంఘాల తరఫున ప్రతిఘటించడంతో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతూ, తిరిగి 2026 ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్ లు అమలుకు కుట్ర చేస్తుందని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, కార్మికులను కట్టు బానిసలుగా మార్చి, కార్పోరేట్ కంపెనీలకు మోడీ సర్కార్ ఊడిగం చేస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణలో 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులలో ఇంకా 60 వేల మంది పేర్లను ఆన్లైన్లో ఎక్కించాలని, ఎన్నికల వాగ్దానం ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే సపాయి కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసనసభలో లేబర్ కోడ్లు అమలు చేయడం సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని దాసు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ జక్రాన్ పల్లి మండల అధ్యక్షులు సోప్పరి గంగాధర్ నాయకులు పల్నాటి సాయిలు, శేఖర్, రాజన్న, బండి సాయన్న, సర్వర్ లక్ష్మి, రాజగంగు, రేణుక ,స్వరూప భూదేవి ,బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు...




మోర్తాడ్ మండల **ఫిబ్రవరి 03 హంస కలం:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల అంగన్వాడి 4 కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంగళవారం రోజున తిమ్మాపూర్ గ్రామంలో గల నాలుగు అంగన్వాడి కేంద్రాలను స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, రాజేందర్, స్థానిక కార్యదర్శి లు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల లో గల చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పౌష్టికాహారం కోసం వివిధ రకాలైన వస్తువులను ప్రభుత్వం సరపర చేస్తుందా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందించే ప్రతి వస్తువును అందిస్తుందని ప్రజాప్రతినిధులకు అంగన్వాడి కార్యకర్తలు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో గల విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే పౌష్టిక ఆహారం, విద్యార్థులకు అందించే బలమైన ఆహార పదార్థాలను స్థానిక తిమ్మాపూర్ గ్రామ ప్రజా ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు విద్యతోపాటు, క్రీడలు కూడా నేర్పిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింత మహిళలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పౌష్టిక ఆహారం అందించడమే కాకుండా, వారికి వైద్య చికిత్సలు చేయిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగేలా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేస్తున్న విషయాలను సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు, ఎన్ఎంలు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ, చిన్నారుల, బాలింతల, గర్భిణీ స్త్రీల పట్ల ఎంతో చిత్తశుద్ధితో విధులు నిర్వహించడం పట్ల స్థానిక సర్పంచ్ పు ప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల రాజేందర్ గౌడ్, కార్యదర్శి అంగన్వాడి కార్యకర్తలను, ఆయాలను, ఆశా వర్కర్లను, ఏఎన్ఎంలు విధులు సక్రమంగా నిర్వర్తించడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన, తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి తమ వంతు సహకారాలు అందిస్తామని తిమ్మాపూర్ గ్రామ ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, చిన్నారులు తదితరులు, పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్నా 4వ వార్డ్ అభ్యర్థి ఏకు దివ్య విద్యాసాగర్

కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపియండి




వరంగల్ ప్రతినిధి**ఫిబ్రవరి 03 హంస కలర్::** పరకాల మున్సిపాలిటీ 4వ వార్డు ను సకల సౌకర్యాలతో మెరుగు పరుస్తానని కాంగ్రెస్ పార్టీ 4వ వార్డ్ అభ్యర్థి ఏకు దివ్య విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏకు దివ్య -సాగర్ ను నియమించడం పట్ల,గత రెండు రోజుల నుంచి ప్రచారంలో దూసుకుపోతున్నారు,ఇందులో భాగంగానే మంగళవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్ల వద్దకు వెళ్లి తమ యొక్క అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరకాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి విద్యా,వైద్యం,సకల సౌకర్యాల కొరకు అహర్నిశలు కృషి చేస్తూ నిధులు తీసుకువస్తూ పరకాల పట్టణాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లడం గొప్ప సంకల్పమని అన్నారు,4వ వార్డ్ లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు,స్వచ్ఛమైన నల్ల నీరు ఇచ్చి,ఇతర అన్ని సౌకర్యాలు మెరుగు పరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది,వార్డులో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ,త్రాగునీరు,స్ట్రీట్ లైట్లు వంటి ప్రతి సమస్యలను తీర్చి దిద్దేలా పనిచేసి ఇందిరమ్మా ప్రభుత్వానికి అండగా ఉందాం అని అన్నారు.. పదేళ్లపాటు ప్రజలను గాలికి వదిలేసి, ఇవాళ ఎన్నికల రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న బిజెపి,బీఆర్ఎస్ నాయకులు నమ్మవద్దు,పేదోడికి ఒక రేషన్ కార్డు మరియు సన్న బియ్యం ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్ళీ ఓట్లు వెయ్యాలా? ఆలోచన చేయాలి.. విద్యావంతురాలైన నన్ను అభివృద్ధి కోసం చేతి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పరకాల మున్సిపాలిటీ నాలుగో వార్డ్ ఇంచార్జి బుర్ర దీప-దేవేందర్ గౌడ్,నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొచ్చు కుమార్, ఇందిరామ్మా కమిటీ సభ్యులు ఈర్ల నర్సయ్య,ఎండి రజియా సల్మాన్,గొల్లపల్లి శంకర్,ఎస్ కే యాకూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సారయ్య, ఏకు మనోజ్ ఏకు పూజిత,రమాదేవి, మోరే స్వప్న,మోరె నవత, స్వరూప,ప్రవలిక,జ్యోతి, కొమురమ్మ,సరోజన తదితరులు పాల్గొన్నారు..

## మూసాపేట్ లో శ్రీ సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** మూసాపేట్ డివిజన్ మోచి బస్తీలో శ్రీ సంత్ రవిదాస్ మహారాజ్ 649 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిలుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజా ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబు రావు, జిల్లా గోపాల్, ప్రభాకర్ గౌడ్,గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, జైరాజ్, అరుణ్ ,కృష్ణ, వినోద్,నరేష్, సంజయ్ , సంఘం ప్రతినిధులు కొండిబ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరుగుతుందని, విస్తరణ పనులు వేగంగా చేసి ఎల్లమ్మబండ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తొలగిస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గోపాల్, పోశెట్టిగౌడ్, సుధాకర్, ఎ.ఇ యుగంధర్ రెడ్డి, యు బి డి నాగరాణి,వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 03 - ఫిబ్రవరి -26:** ఈ రంగాల్లో నిధుల కేటాయింపుకు లోటు లేదని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక నాయకులతో కలిసి కూకట్ పల్లి లోని జూనియర్ మరియు డిగ్రీ కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా ఆయన కాలేజీలో నెలకొన్న సమస్యలను రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాలలో మొత్తం 3400 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి భవనాల కొరత తీవ్రంగా ఉందన్నారు ఎప్పుడో 20 ఏళ్ల నాడు నిర్మించిన పాత భవనాలే తప్ప మళ్ళీ కొత్త భవనాలు నిర్మించలేదని దీంతో విద్యార్థులను అకామిడేట్ చేయడం ఇబ్బందికరంగా తయారైంది అన్నారు. వెంటనే స్టూడెంట్స్ అందరికీ సరిపోయిన రీతిలో కొత్త భవనాలను నిర్మించాల్సి ఉందన్నారు. దీనిపై రమేష్ సానుకూలంగా స్పందించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నిధులు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి , తాము వేణు, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, కృష్ణరాజు పుత్ ,మైకేల్, వినోద్, రంగమోహన్, ఫణి కుమార్, అరవింద్, గోపాల్ చౌదరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్

గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్‌ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్? ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్ధాని కి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరి తో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నా రు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.

## శరవేగంగా వారణాసి మూవీ షూటింగ్

### రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్ల క్యూ అంటూ వార్తలు

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయి దాటి పాన్ వరల్డ్ రేంజ్‌కి దూసుకువెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా హాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ హీరో పృధ్వి రాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో మహేశ్ బాబు- ప్రియాంక చోప్రాపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు టాక్. ఈ షెడ్యూల్ క్లోజ్ అయిన వెంటనే, చిత్ర బృందం జార్జియా వెళ్లడానికి రడీ అవుతుందని సమాచారం. ఇదే టైంలో ఈ సినిమా డిస్టిబ్యూషన్ రైట్స్ కోసం డిస్టిబ్యూటర్లు క్యూ కడుతున్నారని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏపీ, తూర్పు గోదావరి ఏరియాకు రూ.18 కోట్ల ఆఫర్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నిజానికి ఈ రేంజ్‌లో భారీ ఆఫర్లు వచ్చినా తక్షణమే బిజినెస్ స్టార్ట్ చేసేందుకు జక్కన్న టీమ్ ఆసక్తిగా లేదని సమాచారం. ఎందుకంటే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ తరహాలోనే వారణాసి మూవీ విషయంలో కూడా రాజమౌళి స్ట్రాటజీ ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అందుకే వారణాసి సినిమా పూర్తయ్యాకే పూర్తి స్థాయి మార్కెట్ వ్యూహంతో డిస్టిబ్యూషన్‌కు వెళ్లాలని రాజమౌళి టీం ప్లాన్ అని చెబుతున్నారు.




## దరుంధర్-2 టీజర్ విడుదల


ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించిన ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. 'ధురంధర్:ది రివెంజ్' పేరుతో మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది కొత్త భారతదేశం.. సరిహద్దులు దాటి చొచ్చుకువచ్చి దెబ్బకొట్టి తీరుతుంది' అని రణ్‌వీర్ సింగ్ రివెంజ్ డైలాగుతో అదరగొట్టారు.

## ట్రోలింగ్‌కి భయపడే టైపు కాదు

### 'బోర్డర్ 2' నటి మేధా రాణా

సోషల్ మీడియాలో సెలబ్రిటీలపై వచ్చే విమర్శలు 'బోర్డర్ 2' నటి మేధా రాణా ఘాటుగా స్పందించింది. తన పనితోనే విమర్శకుల నోళ్లు మూయించాలనే వరుణ్ ధావన్ సిద్ధాంతం తనకు ఎంతో నచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఇండస్ట్రీలో ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా ఏదో ఒక మూల విమర్శలు వినిపిస్తూనే ఉంటాయని, అందరినీ మెప్పించడం ఎవరికీ సాధ్యం కాదని ఆమె అభిప్రాయపడ్డారు. వరుణ్ తన కెరీర్‌లో ఎదుర్కొన్న విమర్శలను ఎలా ధీటుగా ఎదుర్కొని ముందుకు సాగుతున్నారో చూసి తాను కూడా అవే పాఠాలు నేర్చుకుంటున్నానని మేధా చెప్పుకొచ్చారు. సోషల్ మీడియా నెగిటివిటీ తనపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై మేధా రాణా స్పందిస్తూ.. "సోషల్ మీడియా వ్యాఖ్యలు నన్ను బాధించవు అని చెబితే అది అబద్ధం అవుతుంది. ముఖ్యంగా ఇండస్ట్రీకి కొత్తగా వచ్చిన వారిపై ఇలాంటి కామెంట్స్ బాగా ప్రభావితం చూపుతాయి" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కొంతకాలం తర్వాత నుండి ఆ నెగిటివిటీని పట్టించుకోకుండా ఉండటం నేర్చుకున్నానని, విమర్శించే వారు.. వారిలోని అభద్రతా భావం లేదా అసహనం వల్ల అలా రాస్తుంటారని ఆమె చెప్పింది. ట్రోలింగ్‌కి భయపడే టైపు కాదని.. అలాంటి వాటి నుండి దూరంగా ఉండి, కేవలం తన నటనపై దృష్టి పెట్టడం నేర్చుకుంటున్నట్లు తెలిపింది. 'బోర్డర్ 2' షూటింగ్ సమయంలో వరుణ్ ధావన్ తనకు ఇచ్చిన మద్దతును మేధా గుర్తు చేసుకున్నారు. మొదట్లో వరుణ్ వంటి స్టార్ హీరోతో నటించడానికి తాను చాలా భయపడ్డానని, కానీ ఆయన తనను వెంటనే సౌకర్యవంతంగా ఉండేలా చేశారని పేర్కొంది. వరుణ్ సహాయం వల్లే తాను తన పాత్రలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలిగానని ఆమె కృతజ్ఞతలు తెలిపింది.





## నిజాయితీకి నిలువుటద్దం

# పారిశుద్ధ్య కార్మికురాలు పద్మ

### 45 తులాల గొలుసు దొరికితే పోలీసులకు అప్పగింత

### నిజాయితీకి మెచ్చి గొలుసుతో సత్కరించిన తలైవా

నిజాయితీకి రోజులు లేవని అనే వారికి ఈ ఘటన ఒక మంచి ఉదాహరణ. నిజానికి మీలో ఎవరికైనా 45 తులాల బంగారు గొలుసు రోడ్డుపై దొరికితే ఏం చేస్తారు.. ఎవరు మనల్ని చూడటం లేదుగా అని చూసి, ఆ గొలుసును తీసుకొని జేబులో వేసుకుంటామా లేదా. కానీ ఈవిడ మాత్రం అలా చేయలేదు. తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన తన నిజాయతీని చాటుకుంది ఒక పారిశుద్ధ్య కార్మికురాలు. నిజాయితీకి ఉండే పవర్ ఎలాంటిది అంటే.. ఈ విషయం సూపర్ స్టార్ రజనీకాం త్ దృష్టికి వెళ్లింది. అసలు ఏం జరిగిందంటే..చెన్నై మహానగర పాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) అనే మహిళకు ఇటీవల రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారం దొరికిం ది. వాస్తవానికి ఆమె తనకు దొరికిన ఆ బంగారంపై ఎలాంటి ఆశపడలేదు. నిజాయితీగా తనకు దొరికిన ఆ 45 తులాల బంగా రాన్ని పోలీసులకు అప్పగించింది. ఈ క్రమంలో పలువురు స్థానికులు ఆమెను అభినందించారు. తాజాగా విషయం తెలుసుకొని సూపర్ స్టార్ రజనీకాంత్ తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయం గా మాట్లాడి, ఆమెను సన్మానించారు. అనంతరం ఆమెకు సూపర్ స్టార్ రజనీకాంత్ ఒక బంగారపు గొలుసును గిఫ్ట్‌గా ఇచ్చారు. అలాగే భారత తపాలా శాఖ కూడా పద్మ నిజాయితీకి మెచ్చి అరుదైన గౌరవాన్ని అందించింది. ఇటీవల ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును భారత తపాలా శాఖ రిలీజ్ విడుదల చేసింది. దీంతో పాటు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా ఇచ్చారు. అలాగే ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరఫున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించారు. ఈ విషయం తెలుసుకున్న లలిత జువెలరీ అధినేత డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ కూడా పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను వారింటికి పిలిపించి ఘనంగా సత్కరిం చారు. ఆమెకు శాలువా కప్పి సత్కరించడమే కాకుండా, ఒక వెండి పళ్ళాన్ని కానుకగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'లక్షల విలువైన బంగారం దొరికినప్పుడు మనసు చలించకుండా ఉండటం సామాన్యమైన విషయం కాదు. పద్మ వంటి వారు సమాజానికి ఆదర్శప్రాయులు' అని కొనియాడారు.



## పీఆర్‌పై పెద్దగా ఆధారపడను: రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై, కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు. 'పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదని అన్నారు. ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.